## ఆత్మసంబంధమైన కట్టడపురాయి నెం. 134

# దేవుని యొక్క రాజ్యము

## (The Kingdom of God)

యేసు చెప్పినట్లుగా క్రైస్తవులందరూ ప్రార్థిస్తారు: నీ రాజ్యము వచ్చును గాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు, భూమి లోను నెరవేరును గాక (పరి, మత్తయి 6:9-101. కాబట్టి ఇది ఒక రాజ్యమైయున్నది. ఈ ప్రజలు ఇది వారి గృహము కాదని చెప్పుకొనుచున్నారు. ఇది మన గృహముకాదు. రాజ్యమును ఏర్పరచుటకు, వచ్చుచున్న రాజు కొరకు మనము ఎదురుచూస్తున్నాము.

పరి. యోహాను 14:1-3 లో మనము చదువుతాము: "నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళు చున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల, నేనుండు స్థలములో, మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసుకొని పోవుదును",

ఇక్కడ లవొదకయ సంఘకాలము యొక్క వర్తమునికుని నుండి, చదువుటకు తీయబడిన కొన్ని మాటలను ఇంకా చూద్దాము: మనము కాలము యొక్క పరిస్థితిని చూస్తున్నాము. ప్రజల యొక్క పరిస్థితిని మనము చూస్తున్నాము. రాజకీయముల పరిస్థితిని మనము చూస్తున్నాము. ప్రపంచము యొక్క పరిస్థితిని మనము చూస్తున్నాము. అది నిలబడలేదు. టైటానిక్ ఓడవలె అది తప్పక మునిగిపోవును. అది తప్పక క్రిందికి వెళ్ళిపోవాలి. ఏలయనగా, అది పడిపోవుచుండగా, ఒక దేశము, మరొక దేశమునకు స్థలము ఇవ్వవలసి యున్నది. ఈ రాజ్యము తప్పక పడిపోవాలి, మరియు పడిపోని ఆ రాజ్యము కొరకు ప్రతి యితర రాజ్యము దానికి స్థలమివ్వాలి. ఏలయనగా, ఒక నిశ్చలమైన రాజ్యమును మనము పొందుతాము. ఒక శాశ్వతమైన రాజ్యము (హెబ్రీ 12:27-29).

ప్రతి ప్రభుత్వము సాతాను చేత నియంత్రణ చేయబడింది. అక్కడ ఒక ప్రభుత్వము రాబోవుచున్నది, అది క్రీస్తు చేత నియంత్రణ చేయబడుతుంది. కాని అది వెయ్యేండ్ల పాలనలో, కాని ఇప్పుడున్న ఈ ప్రభుత్వాలు, వాళ్ళు ఎంత మంచి

వారమని తలంచినను లెక్కకాదు, ఇంకనూ వారి వెనుక, వారు సాతాను చేత ఆక్రమించబడియున్నారు. ప్రతి దేశము యొక్క రాజకీయ శక్తి అంతటికి శిరస్సు సాతానుడై యున్నాడు. యేసును ఒక ఎత్తయిన కొండ మీదకి పాతాను తీసుకువెళ్ళి, ఎన్నడైనా వుండియున్న లోక రాజ్యములన్నిటినీ లేక వుండబోవు రాజ్యము లన్నింటిని ఒక్క క్షణములో చూపించాడు. వాడన్నాడు. “ఈ రాజ్యములు నావైయున్నవి. నేను కోరినట్లు వాటితో చేస్తాను. నీవు నన్ను ఆరాధించినట్లయితే నేను వాటిని నీకిస్తాను”. అప్పుడు యేను వాడితో అన్నాడు. “సాతాను నా వెనుకకు పొమ్ము. ఏలయనగా అది ఈలాగున వ్రాయబడియున్నది. నీరేవుడైన ప్రవుకు మాత్రమే మ్రొక్కి ఆయనను మాత్రమే సేవించవలెను”. ఎఎ(మత్తయి 4:8-10). యేసు ఎన్నడూ వాడితో వాదించలేదు. ఆయన వాటికి వారసుడవుతాడని ఎ ఎఆయన ఎరిగియుండెను.

బలి అర్పణ లేకుండా సాతానుడు యేసుకు వాటిని ఇచ్చుటకు ప్రయత్నము చేయుచున్నాడు. చూడండి? అది ఒక భేరము, ఆయన వాడితో భేరమాడుచున్నాడు. అంతే లోకము పాపము చేసియున్నది. కాబట్టి పాపము యొక్క జరిమాన మరణమై యున్నది. మరియు ఆయన చనిపోవలసియుండెను. (రోమా 6:23) ఆ కారణము బట్టియే రేవుడు శరీరములో ప్రత్యక్షపర్చబడ్డాడు. ఆ ప్రకారము ఆయన తనపైకి మరణము తీసుకుని జరిమానా చెల్లించాడు. అది పరిపూర్ణంగా ఉచితముగా చెల్లించబడింది! రుణమంతయూ చెల్లించబడింది (కొలస్సీ (2:13-15) ఇప్పుడది ఆయనకు చెందియున్నది. మనము ఆయన రాజ్యము యొక్క ప్రతినిధులమై యేసుక్రీస్తు యొక్క రాజ్యములో మన రాజుతో సమావేశమై, పరలోక స్థలములలో కూర్చుండి యున్నాము (ఎఫెసీ 2:6)

సాతానుడు నీకు అన్నిరకములైన వాగ్దానములను చేస్తాడు, కానీ నీకిచ్చుటకు వాడి దగ్గర ఏమియు లేదు. ఏలయనగా వాడు ఏమియూ కలిగిలేడు. వాడి దగ్గర రక్షణ లేదు. సాతాను అనగా ఏమిటి? వాక్యమునకు విరుద్ధమైనది ఏదైనా సాతానే వాడి దగ్గర రక్షణ లేదు. వాడి దగ్గర వెలుగులేదు. వాడి రాజ్యము చీకటి రాజ్యము, దాని అంతము మరణమైయున్నది. చీకటి మరియు మరణము సాతాను యొక్క రాజ్యమై యున్నది.... మరలా సాతాను రాజ్యమనగా ఏమిటి? దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా వున్నదేదైననూ సాతాను రాజ్యమే. ఇప్పుడది నరికి వేయునట్లుగా

వున్నది, కానీ అది నరికి వేయుటకు సమయమైయున్నది. చూడండి? చెట్టు, అది ఫలించబోవుచునట్లయితే దాని కొమ్మలు తప్పక నరకబడాలి. ఆ సమయము.

దేవుని శాసనమునకు విరుద్ధమైనదేదైనా, వాక్యమునకు విరుద్ధమైనదేదైనా అది దేవునిది కాదు. అది ఏమైయున్నది? పాపమనగా ఏమిటి? వక్రీకరించబడిన నీతియే పాపము, మరణము అనగా ఏమిటి? వక్రీకరించబడిన జీవమే మరణము. సాతాను యొక్క రాజ్యము ఏమైయున్నది? ఏదైననూ వాక్యము యొక్క స్థానమును తీసుకుని కూర్చున్నట్లయితే, ఏదైననూ, ఏ ఉపదేశమైననూ, ఒక్క మాట, కేవలము ఒక్క మాట. నీవు ప్రతి దానిని నమ్మవు. దానిలో ప్రతిదానిని హవ్వ నమ్మియున్నది. ఒక్క మాట తప్పు. ఆమె అనుమానించ వలసినదంతయూ ఒక్క మాటై యున్నది. ఆ ఒక్క మాటయే నీవును నమ్మకపోవుట,

ఇప్పుడు దానివైపు చూడండి. దైవిక సహవాసములో నిలుచియుండుటకు ఒకే ఒక మార్గము, వాక్యమును పాటించుటయైయున్నది. దేవుడున్నాడు, "నీవు యివి చేయకూడదు, నీవు యిది చేయకూడదు. నీవు దీనిని చేయకూడదు, మరియు నీవు దానిని చేయవచ్చును. కానీ దీనిని చేయవద్దు, ఇప్పుడు ఆమె అవి చేయత చూపిన ఆజ్ఞలలో ఒక చిన్న ముక్క, మొత్తము కార్యమును ప్రారంభించినవి... (ఆది. 2:15-17, ఆది 3:1-7) ఆమె దానిని చేసిన కారణమున ఎన్నడైనా ఆకలితో యున్న ఒక బిడ్డ మరణపు బాధ, ప్రతి దుఃఖము, ప్రతి గుండెపోటుకు కారణమైనది. ఆమె అప్పుడే దానిని తిన్నగా చేసియున్నవి. దేవుని వాక్యమును అనుమానించుట ఎలాంటి నాశనకరమైన సంగతి. (యెహాను 16:9, యోహాను 3:36).

ఈ యుగమునకు వాగ్దానము చేయబడిన, ఆయన పరలోకపు వాగ్దానములపై మనము విందు చేయుచున్నాము, ఓ, అక్కడ ఒక క్రొత్త భూమి, ఒక క్రొత్త ఆకాశము రాబోవుచున్నదని, పరిపూర్ణమైన నిశ్చయతతో కూడిన విశ్వాసముతో ఎరుగుట... ఆమెన్. ఒక క్రొత్త ఆకాశము మరియు ఒక క్రొత్త భూమి, కారణము మొదటి ఆకాశము మరియు మొదటి భూమి గతించి పోయినవి (ప్రకటన 21:1). అయితే ఈ క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమిలో, హెబ్రీ పత్రికలో పౌలు అన్నాడు, "మనము ఒక నిశ్చలమైన రాజ్యమును పొందుతాము", (హెబ్రీ ( 12:28) మనము దానిలోనికి ఎలా ప్రవేశిస్తాము? ఒక మతపద్ధతి ద్వారా కాదు, కాని దేవుని రాజ్యము మీలోనే యున్నది.

రాజు మరియు ఆయన వాక్యము ఒక్కటే, మనము జీవించుచున్న ఘడియను సత్యమని ఋజువు చేస్తూ, అది మీలోనే యున్నది. ఈ యుగమునకు దేవుడు చేసిన వాగ్దానము, రాజుతో జీవిస్తూ ఇక్కడ మనమున్నాము. ఈ కార్యములు ఆయన చేయుట గమనిస్తూ, పరలోకపు స్థలములలో కూర్చొండియున్నాము.

మనము ఆ వాక్యము నుండి ప్రక్కకు తిరిగి, ఏదో పద్ధతిలోనికి ఎలా వెళతాము? అది ఏమి చేసింది? ఇది వాక్యమును నిరాకరించింది. నీవు తప్పును కలిగి యుండుటకు ముందు, సత్యమును నిరాకరించవలసి యున్నది. అది ఖచ్చితముగా సత్యము, అది మీరు నమ్ముతారా? ఇదే ప్రజలను కదిలించే సమయము. ఒక సమయము రాబోవుచున్నదని దేవుడు చెప్పిన సమయము ఇదే. ఆయన ఒకప్పుడు సీనాయి పర్వతమును కంపింపచేశాడు. కాని మరలా ఆకంపింపచేయు సమయము వస్తుంది, అది సీనాయి పర్వతమును కంపింపచేయుట మాత్రమే కాదు, కదిలిపోయే సమస్తమును ఆయన కంపింపచేయబోవు చున్నారు. (హెబ్రీ) 12:18-26), అయితే మిగిలిన లేఖనము నంతా మీరు గమనించియున్నారా? అయితే కదిలింపబడని ఒక నిశ్చలమైన రాజ్యమును మనము పొందుతాము". హల్లెలూయ.

కంపించిపోయే సమస్తము కంపించిపోతుంది. ఆకాశములు కంపించిపోతాయి. భూమి కంపించిపోతుంది. "భూమ్యాకాశములు గతించును గాని నామాట లెన్నడూ గతించవు. (మత్తయి 24:25). "కారణము ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువజాలవు" (మత్తయి 16:18-19). కంపించిపోయే సమస్తము కంపించిపోతుంది. కాని మనము పొందే రాజ్యము, స్వయముగా ఆయన వాక్యమే, మరియు దేవుడు వాక్యమైయున్నాడు. ఆయన తన్నుతాను కంపింపచేసుకోడు. ఆమెన్. ఓ, మై, కాని మనము పొందే రాజ్యము అది కదిలించబడదు, హెబ్రీ గ్రంధకర్త, పాలు అన్నాడు. అది కంపింపబడనిది.

లూకా 17:20-21 లో యేసు అన్నాడు, "ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో ఇక్కడని, అదిగో అక్కడని చెప్ప వీలుపడదని వారికి "ఉత్తరమిచ్చెను".

ఇంకా ముందుకు కొలస్సీ 1:27 లో మనము చదువుతాము, "అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీయందున్న క్రీస్తు

మహిమ నిరీక్షణమై యున్నాడను సంగతిని, దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి, ఇప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను".

మనము సత్యము అని తేటపర్చబడిన, ఒకే ప్రధానత్వము క్రింద ఐక్యమయ్యాము, అది క్రీస్తుయైయున్నాడు, దేవుని వాక్యము, ఏ సంఘము క్రింద కాదు. అలాగైతే మన ప్రధానత్వము ఒక రాజ్యమైయున్నది.

"దేవుని రాజ్యము మీలోనేయున్నదని యేసు – బైబిలు చెప్పింది. మనము ఒక సంఘశాఖ ( కాదు. మనము ఒక రాజ్యమునకు చెందిన వారము, ఆ రాజ్యము దేవుని వాక్యమే, మన సొంత జీవితములో, ఆత్మను జీవముగా చేసింది, వాక్యము మరియు దేవుడు ఒక్కటిగా యున్నప్పుడు, ఆ దినమున అది చేసియున్నట్లుగానే, ఈ దినమున కూడా ప్రతి వాగ్దానమును నెరవేర్చుచున్నది. ఈ దినమున ఆయన సంఘములో వాక్యము మరియు దేవుడు ఒక్కటైయున్నారు. శిరస్సు ఎ (ప్రధానత్వము), విమోచించిన శరీరము, ఈ చివరి దినమున వర్తమానమును తెచ్చుటకు, మరియు పునరుద్ధానములో మృతులలో నుండి పైకి తీయబడి, అదిలో ఏదేను తోటలో, ఆధాము మరియు హవ్వలు యున్నట్లుగా వారిని పునరుద్ధరిస్తుంది.

మరొక్క సారి 1 కొరింథీ 4:20, దేవుని రాజ్యమనగా శక్తిగా చేయబడిన ఆయన వాక్యమైయున్నది. దేవుని రాజ్యము శక్తిగా మారింది. దేవుని రాజ్యము అనగా ఏమిటి? అది మీలోనే యున్నది. రాజ్యము మీలోనే యున్నది. వాక్యము అక్కడకు వచ్చినపుడు, ఈ వాక్యము దేనిని ప్రారంభిస్తుంది? అది ఖచ్చితముగా ఏమి చెప్పియున్నదో, దానిని తయారుచేస్తూ, అది దానికై అది శక్తిగా మారుతుంది.

మీరు వాక్యముతో నిలిచియుండండి. అది అక్కడే యున్నది. చూడండి? అది దాని శక్తిని తయారుచేస్తుంది. "యేసు క్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడు". యోహాను 14:12 లో యేసు చెప్పాడు. "నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేస్తాడు". నాయందు మీరును, మీ మాటలు నాయందును నిలిచియున్న యెడల, మీకు ఏది యిష్టమో అడుగుడి,

అది మీకు అనుగ్రహించబడును. నాయందు మీరును, మీయందు నా మాటలును నిలిచియున్నట్లైతే... (యోహాను 15:7–8). అది నిజమే, అదేమనగా

పెద్ద సంఘములు, మెరుగుదిద్దబడిన వేదాంతముతో మెరయుచు, ప్రకాశిస్తూ యుండగా, దేవుని యొక్క రాజ్యము దీనత్వముతో, తగ్గింపుతో, దీనముగా మండుతుంది. సువార్త ప్రకాశించదు; అది మండుతుంది. వెర్రి బంగారము ప్రకాశిస్తుంది; నిజమైన బంగారము మండుతుంది. అక్కడ మండుట మరియు ప్రకాశించుట మధ్య భేదమున్నది. “మనకు అది తెలుసు. పెద్ద సంఘములు ఉన్నతమైన మెరుగు దిద్దబడిన వేదాంత పండితులతో, గోడలనిండా సిలువలతో సభతీరిని ప్రజల పంక్తుల వరుసతో,

ఉన్నతమైన చక్కని నిర్మాణపు కట్టడములతో, గొప్ప గోపురములు తదితరమైన వాటితో, ప్రకాశించుచూ అంతా అలా మెరయుచుండగా, చిన్న రాజ్యము, ఎక్కడో చిన్న సందులో, దీన హృదయములను నింపుతూ, దేవుని మహిమతో మండుచున్నది. దేవుడు వారిలో పని చేయుచున్నాడు. రోగులను బాగుచేయుచున్నాడు. మృతులను తిరిగి బ్రతికించుచున్నాడు, మరియు దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడు; సరిగ్గా వారిని ముందుకు వెళ్ళనిచ్చుచున్నాడు.

“మొన్నటి దినమున, ఒక మనిషి నాతో అన్నాడు, నిలబడి మాట్లాడుచూ అన్నాడు. బాగుంది, నీవు ఏ సంఘశాఖకు చెందినవాడవు?”

నేనన్నాను. “దేనికీ చెందను”.

“ఏమిటి? దేనికీ చెందవా”, నేనన్నాను. “నేను ఒక రాజ్యమునకు చెందిన వాడను”.

“బాగుంది, నీవు ఎలా దానిలో చేరతావు?”

“నీవు దానిలో చేరలేవు; నీవు దానిలోనికి జన్మిస్తావు”.

“అది ఏ రాజ్యము?”

నేనన్నాను. “మర్మమైన యేసు క్రీస్తు యొక్క శరీరము, ఒకే ఆత్మ ద్వారా మనమందరము ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొంది యున్నాము, ఆయన ఆత్మతో తిరిగి జన్మించియున్నాము, “అప్పుడు మనము ఒక రాజ్యమునకు చెందిన వారము”. (1కొరింధీ 12:13; యోహాను 3:1-8) అప్పుడు, మనము వేరుగా కనబడతాము, మనము వేరుగా తలంచెదము, మనము వేరుగా ప్రవర్తిస్తాము, మనము వేరుగా జీవిస్తాము. అది ఒక విధియై నందువల్ల కాదు, లేక ఒక సంఘమునకు చెందినందు వల్ల కాదు, కాని కారణమేమనగా, “మనకు

అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా, దేవుని ప్రేమ మన హృదయములలో క్రుమ్మరించబడి యున్నది. (రోమా 5:5), అది మనలను దేవుని రాజ్యము యొక్క సహ పౌరులుగా చేస్తుంది. అప్పుడు అక్కడ ఏ సంఘశాఖ లేదు, లేక ఏ కంచెలు లేవు. మనమందరము ఒక గొప్ప శరీరమై యున్నాము. మన జీవితములు అమెరికావి కావు; మనము జర్మనీ వారము కాదు, మనము ఏదీ కాదు; మనము క్రైస్తవులమై యున్నాము. మనము విశ్రమించి, ఆత్మలో నడుచుచున్నాము. ఒక ప్రేమ బానిస (లోక కార్యముల నుండి) మనలోకపు హక్కులను అమ్మివేసి, ఈ గొప్ప వెలగల ముత్యమును కొన్నాము, మరియూ నడుస్తూ, పరిశుద్ధాత్మ దానికై అది బయలు పడనిమ్ము (మత్తయి 13:45-46)

అదే ఆయన యొక్క నిజమైన సంఘమైయున్నది. మనలను మనము బయటకు వెళ్ళనిచ్చి, ఏదో ఆచారము ఏమి చెపుతుందో, దాని ద్వారా కాకుండా, ఆయన యొక్క వాక్యము ద్వారా "దేవునిని సేవించినట్లైతే, అప్పుడు అదే నీవైయున్నావు. లేక అదే నేనై యున్నాను.

నీవు ఆయన రాజ్యములోనికి బాప్తిస్మము పొందియున్నావు, అక్కడ ఎవరూలేరు. నీవు మరియు దేవుడే. ఆయన నీకు ఆదేశాలను ఇస్తాడు. నీవు వాటిని పాటిస్తావు. ఆయన ఏమి చెప్పినా సరే, అక్కడ ఎక్కడా ఒక్క అనుమానపుచాయలేదు; నీవు తిన్నగా ముందుకు నడిచి వెళతావు. ప్రభువు దీనిని చెప్పినట్లైతే, దానికి వ్యతిరేకముగా లోకములో అక్కడ ఎవరూ మాట్లాడలేదు. నీవు తిన్నగా ముందుకు వెళ్ళిపోతావు. మనిషి రక్షించబడుటకు దేవుడు ప్రణాళికను వేశాడు. మనిషి ఆ ప్రణాళికకు ఏదియు కలపకూడదు. ఆ ప్రణాళికనే మనము చదువవలసియున్నది. దేవుని ప్రణాళిక ఏమిటి? ఆయన అన్నాడు. "ప్రతి మనిషి మాట అబద్దము, నా మాటయే సత్యము" అందుచేత ఒక్క వచనమును, మరేదోగా మార్చుటకు మనము సాహసించము. మన ఆచారకర్మ కాండ, ఏమిచదివినను లెక్క కాదు, మనము తప్పక దానిని మర్చిపోవాలి. ఇది దేవుని యొక్క వాక్యమై యున్నది. మరే యితర మార్గములో అది జరుగరాదు. దేవుడు ఒక ప్రణాళికను కలిగియున్నాడుబీ ఆయన ఒక ప్రణాళికను తయారుచేశాడు. గుర్తుంచుకోండి, మొదటి విషయమునకు వస్తే, నీవు తిరిగి జన్మించనంత వరకు నీకు ఎన్నడూ అర్ధము కాదు. దానిని ఆయన రెండు సార్లు

మాట్లాడాడు. "ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు. ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని దేవుని రాజ్యమును గ్రహించలేడు (యోహాను 3:3-5) ఇప్పుడు అది గురుతులు కూడా పెట్టబడింది. ఆమాట, ఆ మాటలన్నిటిని తయారు చేయుటలో, వారు దానిని బయటకు వ్రాయలని నాతో అన్నారు. వారు దానిని అన్నప్పుడు, "నిశ్చయముగా, నిశ్చయముగా," అది పెద్ద అక్షరాలలో వత్తులు పెట్టుటయై యున్నది. "నిశ్చయముగా, నిశ్చయముగా, నేను మీతో చెప్పుచున్నాను". ఆ మాట ఒక స్థలములో లేక అనేక స్థలములలో అది "పరిపూర్ణముగా", అని తర్జుమా చేయబడింది. 'పరిపూర్ణముగా, పరిపూర్ణముగా నేను మీకు చెప్పుచున్నాను". దానిని చెప్పింది. ఎవరు, ఒక కార్డినల్, యాజకుడు, కాపరి, సవార్తికుడు, పోపా? దేవుడే స్వయముగా, ఇప్పుడు, అక్కడ ఏ సాకులులేవు. ఆయన ఏ మాత్రము, ఏ మాత్రము మరొక మార్గములో యుండలేదు. అతడు ఎంత గొప్పవాడైనను లెక్కకాదు, అతని పేరు ఏమైనను లెక్కకాదు, అతడు ఎంత పెద్దవాడైనను లెక్క కాదు, అతడు ఎంత పేరు గాంచిన వాడైనను లెక్కకాదు, అతడు క్రొత్తగా జన్మించు వరకు అతడు కనీసము దేవుని రాజ్యమును అర్ధము చేసికొనలేదు. ఇది ఒక గొప్ప ఎఅంశము, "నిశ్చయముగా, నిశ్చయముగా నేను మీకు చెప్పుచున్నాను", వెళ్ళి గ్రీకు భాష అనువాదమును పొందుడి; మీరు కనుగొంటారు; నీ కన్నులతో చూచుటకాదు, నీ హృదయముతో నీవు చూస్తావు, చూడండి, దేవుని రాజ్యమును నీకన్నులతో నీవు చూడలేవు, ఎందుకంటే అది ఒక ఆత్మ సంభంధమైన రాజ్యయున్నది. చూడండి? మరొక మాటలో "నీవు క్రొత్తగా జన్మించు ఎవరకు నీవు దేవుని రాజ్యమును ఎన్నడూ అర్ధము చేసికొనలేవు". అది బయేలు పర్చబడని మద్యమై యున్నది. నీవు తిరిగి జన్మించినపుడు, ఆ రాజ్యము యొక్క ప్రణాళికలు, రాజ్యము ఎ దానికై అది, నీకు యధార్ధముగా వుంటుంది.

ఒక కాంట్రాక్టరు ఒక కట్టడమును కట్టునట్లువలె, అతడు దాని నమూనాను (బ్లూప్రింట్) చదవకుండా, అతనికి నమూనా అర్ధము కాకపోయినట్లైతే, అతడు నిర్మాణమును ప్రారంభించుటలో ఉపయోగములేదు. తరువాత అప్పుడు అతనికి నమూనా అర్ధమైనపుడు, అప్పుడు ఆ కట్టడమును ఎలా కట్టాలో అతడు గుర్తిస్తాడు. అది ఆ మార్గములోనే యున్నది. దేవుని రాజ్య నిర్మాణములో కూడా అదే సంభవిస్తుంది. నీవు తప్పక నమూనాను అర్ధము చేసుకోవాలి, మరియు నీవు తిరిగి జన్మించనంత వరకు నీకు నమూనా అర్ధముతారు.

"బాగుంది, నేను అమెరికాలో జీవిస్తాను" "సరే, అది ఏ భేధమును చెయ్యదు. అది నిన్ను ఏమియు తయారు చేయదు. నేను ఒక అమెరికా వాసినైనందు వల్ల దేవుడు నన్ను గౌరవించడు. నేను ఒక జర్మనీ వాడనైనందు వల్ల, ఆయన నన్ను గౌరవించడు, లేక ఒక పోలెండ్ దేశస్థుడవై నందువల్ల ఆయన నన్ను గౌరవించడు. అతడు ఒక ఆఫ్రికా వాసియైనందు వల్ల, ఆయన నన్ను గౌరవించదు, లేక జర్మనీకి చెందినందు వలన, అమెరికా దేశానికి చెందినందు వలన ఆయనకు గౌరవము లేదు. దేవుడు ఒకే రాజ్యమునందు ఆసక్తి కలిగియున్నాడు. అది దేవుని రాజ్యమై యున్నది. అన్ని దేశముల ప్రజలు దానిలోనికి వస్తారు. అబ్రహాము యొక్క సంతానము ద్వారా వారు దానిలోనికి జన్మించియున్నారు, అదే, యేసుక్రీస్తు ద్వారా, వాగ్దానము ప్రకారము మనము వారసులమై యున్నాము (గలతీ. 3:16).

ఒక పర్వతమునుండి తీయబడిన ఒక రాయిగా, దానియేలు ఆయనను చూశాడు, అది క్రిందకు జారి ప్రతిమ పాదములపై పడింది, మరియు దానిని తుత్తునియలుగా చేసింది. మరియు దేవుని రాజ్యము విస్తరించినది (దానియేలు 2:31-35). వెయ్యేండ్ల పాలనలో యేసు స్వాధీనపర్చుకొన్నప్పుడు, అక్కడ వ్యాధి లేదు, చింతలేదు. ప్రతి హస్తము, నాకటి నక్కుల వలె చప్పట్లు కొడతాయి, ఎంత మాత్రము ఇక యుద్దములుండవు. అది అంతే. యేసు తిరిగి వచ్చినప్పుడు, అది అంతయూ సమాప్తమవుతుంది. అప్పటి వరకు, సాతాను దేశములను (ఆక్రమించి యున్నంత కాలము, యేసు వచ్చువరకు, అక్కడ యుద్ధములు, యుద్ధవార్తలుంటాయి. ఆమెన్.

నా క్రైస్తవ స్నేహితుడా, నేను నీకు చెప్పుచున్నాను, నీవు ఏ సంఘమునకు చెందిన వాడవైనను లెక్కకాదు, నీవు ఎవరవైనను లెక్కకాదు, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము ద్వారా, నీవు క్రీస్తు శరీరము లోనికి రానట్లైతే, ఇప్పుడు నీవు ముందుకు నెట్టుకొని వెళ్ళుము, ఏలయనగా ఏ ఘడియలో ఆయన వస్తాడో నీకు తెలియదు.

దేవుడు, ఒక పరిశుద్ధ దేవుడైయున్నాడు. మరియు ఒక మనిషి, పరిశుద్ధాత్మ ద్వారా పుట్టినపుడు, అతడు ఒక అభ్యర్థియైయున్నాడు. అతడు అంత మాత్రమే కాదు, కాని అతడు ఒక రాజై యున్నాడు; అతడు ఒక రాజకుమారుడు. అతడు మరొక

రాజ్యము వాడు, అతని రాజ్యముపైన యున్నది. అతడు దేవుని శక్తితో, దేవుని సన్నిధితో నింపబడి యున్నాడు. అది జరిగిన స్త్రీ బట్టలు ధరిస్తుంది. ఒక పురుషుడు మర్యాధ గల జీవితాన్ని జీవిస్తూ, తన భార్యకు నమ్మకముగా యుంటాడు. భార్యలు మర్యాధగా జీవిస్తూ, తమ భర్తలకు నమ్మకముగా యుంటారు. లోకములోనిది ఏదియూ వారు కోరరు. పైనున్న వాటి మీద వారి ఆశలను నిలుపుతారు. వారు క్రీస్తులో నూతన సృష్టియై యున్నారు. వారు పరిశుద్ధులై యున్నారు. దానిని జీవిస్తారు; వాళ్ళు పరిశుద్ధులు కారు, కాని వారిని నడిపించుచున్న పరిశుద్దాత్మ పరిశుద్ధమైనది. వారుతమ సొంత మనసును కలిగియుండరు, పరిశుద్ధాత్ముడు వారిలో కదులుతాడు. ఆ కారణమును బట్టియే వారు లోకమునకు పిచ్చివారుగా ప్రవర్తించునట్లు కనబడుతారు, కారణమే మనగా, వారు మరొక రాజ్యపు ఆత్మచేత కదిలించబడతారు.

అందుచేత, మనము ఇక్కడ పరదేశులము మరియు యాత్రికులమై యున్నాము. కాని దేవుడు దేనికి శిల్పి నిర్మాణకుడో, ఆ పట్టణము కొరకు మనము ఎదురుచూచు చున్నాము. (హెబ్రీ 11:8-10, 13-16). అందుచేత, నీవు పైనుండి పుట్టినప్పుడు, దేవుని నుండి దిగివచ్చుచున్న పరిశుద్ధాత్మను నీవు కలిగియున్నావు. అది నీ స్వభావమును మార్చివేయును. నీ సహోదరీ, నీతల్లి, నీ మంచి స్నేహితుడు ఆ విధముగా వస్త్రములు ధరించవచ్చు (లోకము యొక్క రుచిప్రకారము), కాని దేవుని యొక్క ఆత్మ ద్వారా పైనుండి పుట్టిన క్రైస్తవుడు, వారి ఆత్మ మరొక రాజ్యమునకు చెందియున్నది. ఓ, దానిని బట్టి నాకు ఎంతో సంతోషము, పరిశుద్ధాత్మ యొక్క సామాన్యత దానిని వెంబడిస్తుంది, అది ఎలా ప్రవర్తించు తుందో దానిని గమనించుట, నిన్ను ప్రవర్తింప చేయు రీతి....

అలాగునే ఈ చివరి దినములలో, దేవుడు చేస్తానని వాగ్దానము చేసిన సూచన మరియు అద్భుతము, ఈ యుగమును ఖచ్చితముగా కలుసుకొంటుంది. సంఘమే దానికై అది. యేసుతో ఎత్తబడుటలోనికి వెళ్ళుటకు సిద్ధమవుతుంది. కారణమేమనగా కదిలించబడిన ఒక రాజ్యమును మనము పొందుతాము. అది కంపించబడదు. భూమ్యాకాశములు గతించునుగాని, నా మాటలెన్నడూ గతించవు. ఆమెన్. ఆ రాజ్యములో యుండుట నాకు ఎంతో సంతోషము. దానిలో యుండుటకు నీవు సంతోషించుట లేదా?

ఇప్పుడు, వాగ్దానము నెరవేర్చబడుటను మనము చూస్తాము. క్రీస్తు. నిజమైన ప్రధానత్వము, ఆయన శరీరములోనికి వచ్చుచున్నది, ఆయన ప్రారంభములో చేసిన అవే కార్యములను చేయుచున్నది, సిద్ధము చేయుచున్నది. యోహాను 14:22 లో ఆయన చేసినట్లుగా నెరవేర్చుచున్నది. "నాయందు విశ్వాస ముంచువాడు, నేను చేయు కార్యములను అతడు చేస్తాడు". అప్పుడు కార్యములు చేయుటలో, సూచనలో మరియు జీవములో, ఈ చివరి దినములకు వాగ్దానము చేయబడిన వాక్యము గుండా దేవుడే స్వయముగా ఋజువు చేయబడి, శరీరము మరియు శిరస్సు ఒక్కటిగా మారుచున్నది. ఆయన చివరి దినములలో దానిని వాగ్దానము చేశాడు. ఇప్పుడు, నీవు ఆత్మ సంభంధివైతే దానిని పట్టుకొంటావు..

అప్పుడు గొర్రెపిల్ల వివాహెరీత్సవపు విందు సమీపమైయున్నదని మనము చూడగలము. ఇప్పుడు, నేను మిమ్మును ఎన్నడూ చూడకపోయినట్లైతే, గుర్తుంచుకోండి. గొర్రెపిల్ల వివాహోత్సవపు విందు సమీపమైయున్నది. అప్పుడు వాగ్దానము ప్రకారము దేవుని రాజ్యములోనికి జారీచేయబడవలసి యున్నది. ఆ గొప్ప వెయ్యేండ్ల పాలన, సంఘమును పైకి తీసుకొని వెళ్ళి, దుష్టులను నాశనము చేస్తుంది. మరియు ఆరవ ముద్ర క్రింద ప్రపంచమును, అగ్ని పర్వతముల లావా ద్వారా శుద్ధిచేసి, ప్రకాశవంతమైన రాబోవుచున్న క్రొత్త వెయ్యేండ్ల పాలనను, యుగమును ముందుకు తెచ్చుటకు, ఆమెను తిరిగి మలుస్తుంది. మనము ఈ మూడంతల ఈ గొప్ప ప్రత్యక్షతలను చూస్తున్నప్పుడు: క్రీస్తులోని దేవుడు, సంఘములోని క్రీస్తు, రాబోవుచున్న రాజ్యము, క్రీస్తు మరియు ఆయన వధువునకు ప్రాతినిధ్యము వహిస్తూ, ఆదాము మరియు హవ్వలు తిరిగి ఏదెనుకు పునరుద్ధరించబడుట. అప్పుడు వాగ్దానము ప్రకారము, దేవుని రాజ్యము పునరుద్ధరించబడుట.

(దేవుని ఉద్దేశ్యమేమనగా:) మొదట, తన్నుతాను సంపూర్ణముగా వ్యక్తపర్చు కొనుట: క్రీస్తు లోని దేవుడు, రెండవదిగా, దీని ద్వారా ఆయన సంఘములో ప్రాధాన్యతను కలిగియుండుట (అదే ఆయన శరీరము, వధువు)... వారి ద్వారా ఆయన స్వయముగా వ్యక్తపర్చుకొంటూ ప్రాధాన్యతను కలిగియుండగలడు.

మూడవదిగా, మొదటి ఆదాము ద్వారా పతనమైన రాజ్యమును తిరిగి పునరుద్ధరించుట, అదే ఆ వెనుక, సాయంకాలమున చల్లపూట ఆయన తన ప్రజలతో నడిచాడు. వారితో మాట్లాడాడు, వారితో సహవాసము చేశాడు.

యోహాను కాలము వరకు ధర్మశాస్త్రము ప్రవక్తలు: ఆ సమయము నుండి దేవుని రాజ్యము భోధించబడింది. ప్రతి మనిషి దానిలోనికి నెట్టుకొని వెళ్ళుచున్నారు. ప్రతి మనిషి దానిలోనికి నెట్టుకొని వెళ్ళుదున్నాడు. (లూకా 16:16) ఏదో తేలికగా దానిలోనికి నడిచివెళ్ళుట కాదు, అది తప్పక దానిలోనికి వత్తిడి చేయబడాలి.

చూశారా? "ఇప్పుడు, మీ హృదయమంతటితో నన్ను వెదకినపుడు, అప్పుడు నేను దొరుకుతాను". (2 దినవృ 15:15, యిర్మీయా 29:13-14). ముందుగా నిర్ణయించబడిన వధువు అక్కడ యున్నదని నాకు తెలుసు. ముడత మరియు మచ్చలేని సంఘమును దేవుడు కలిగియుంటానని చెప్పినది నేను నమ్ముతాను. (ఎఫెసీ 5:27) నేను ముందు నిర్ణయాన్ని నమ్ముతాను, అదే వధువు, ముందుగా నిర్ణయించబడింది. ఆమె తప్పక అక్కడ యుండాలి. నేను ఆమె తోయున్నానని నిరీక్షిస్తాను. చూడండి?.

నేను ఆమెతో యున్నాను. ఇప్పుడు, ఈ కార్యములన్నియు దేవుని చేత అంగీకరించబడు వరకు, మరియు తరువాత దేవుని రాజ్యములో ముద్రించబడు వరకు, దేవునితో నా సొంత రక్షణను కాపాడుకొనుట, ఇప్పుడు, నావంతై యున్నది. అక్కడ పరిశుద్ధాత్ముడున్నాడు. అక్కడ నిజమైన దేవుని కార్యములు ఉన్నవి. అది విమోచనా దినము వరకు ముద్రించబడింది. (ఎఫెసీ. 4:30) "ఆయన మనలను తండ్రియైన దేవునికి రాజులుగాను, యాజకులుగాను మనలను చేసియున్నాడు; ఆయనకే ప్రభావములు యుగయుగములు కలుగును గాక" (ప్రకటన 1:60)

"ఆయన మనలను తయారు చేశాడు", ఓ, అక్కడ కొన్ని సత్యములను మనము నొక్కి చెప్పవలసియున్నది. ఇది వాటిలో ఒకటైయున్నది. ఆయన మనలను చేసియున్నాడు రక్షణ ఆయన కార్యమైయున్నది. రక్షణ యెహోవాది. అంతయూ కృపయై యున్నది. ఆయన మనలను ఒక ఉద్దేశ్యముతో విమోచించియున్నాడు. ఆయన వెలతో మనలను కొన్నాడు. మనము రాజులము, ఆత్మసంభంధమైన రాజులమై యున్నాము (1 పేతురు 2:9-10) ఓ, ఆయన తన సింహాసనము మీద కూర్చొన్నప్పుడు, భూమి మీద మనము రాజులుగా ఉండబోవుచున్నాము. కాని ఇప్పుడు మనము ఆత్మ సంభంధమైన రాజులము. ఒక ఆత్మ సంభంధమైన రాజ్యము పై మనము పరిపాలన చేయుచున్నాము. రోమా 5:17లో అది చెపుతుంది. "మరణము ఒకని

అపరాధము మూలమున వచ్చినదై ఆయొకని ద్వారానే యేలిన యెడల, కృపా బాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తును ఒకని ద్వారానే యేలుదురు. మరియు కొలస్సీ 1:13లో ఆయన మనలను అంధకార సంభంధమైన అధికారము నుండి, విడుదల చేసి; తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులుగా (యేలుటకు) చేసెను. ఇప్పుడే మనము క్రీస్తుతో ఏలుచున్నాము, పాపముపై, లోకముపై, దయ్యముపై, శరీరముపై ఆధిపత్యమును కలిగియున్నాము, తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు, తన్ను తాను చూపుకొనుచున్నాడు. ఏలయనగా అది మనలోని క్రీస్తుయై యున్నాడు, తన చిత్త ప్రకారమైన దయా సంకల్పమును చేయుచున్నాడు. అవును, నిజానికి, ఇప్పుడే మనము క్రీస్తు యేసుతో. పరలోకపు స్థలములలో కూర్చొండియున్నాము (ఎఫెసీ 2:6)

"ఆయన మనలను యాజకులుగా చేశాడు". అవును ఆయనకు యాజకులు, శుద్ధిచేయబడిన పెదవులనుండి, ఆత్మ సంభంధంమైన స్తుతులను అర్పించుచున్నాము. ఆయనకు విజ్ఞాపన చేయుచూ మరియు మనవిచేయుచున్నాము. మన దేవునికి రాజులము మరియు యాజకులము. ఆశ్చర్యము కాదు, లోకము మనకు విన్న వించదు, ఎందుకనగా మనము ఒక వింతైన ప్రజలము, మంచికార్యముల కొరకు దోషముగలవారమై యున్నాము (తీతు 2:13-14) మన పరలోకపు తండ్రివలె, ఆయన పిల్లలుగా యుండుటకు మనము ఆయనలో తిరిగి సృజించబడియున్నాము.

Spiritual Building Stone No. 102 (new 2016) from the Revealed Words of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. |

(Bro. Branham in "Conduct-Order- Doctrine". pg. 724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,Pin-521 230. Cell: 7337055758